W W W.EPAPER.MAHADAILY.COM

మహా పత్రిక

ఖమ్మం

భద్రాద్రి కొత్తగూడెం

12-6-2025



## ఈవిఎం గోడౌన్‌ను తనిఖీ చేసిన కలెక్టర్

త్రైమాసిక తనిఖీల్లో భాగంగా కలెక్టరేట్ ఆవరణలో ఉన్న ఈ.వి.ఎం. గోడౌన్‌ను జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి బుధవారం తనిఖీ చేశారు. ముందుగా ఈవిఎం గోడౌన్ సీల్ ను పరిశీలించి రాజకీయ ప్రతినిధులు, అధికారుల సమక్షంలో సీల్ తీసి లోపలికి వెళ్లి, ఈ.వి.ఎం., వి.వి.ప్యాట్లు ఉన్న గది లోపల పరిశీలన చేసి తిరిగి సీల్ వేయించారు.

02



## ఇష్టారాజ్యంగా డివైడర్ నిర్మాణాలు

- ప్రాణాలు బలికొంటున్న డివైడర్ పనులు?
- కాంట్రాక్టర్ ఎవరో తెలియకుండానే జరుగుతున్న వైనం
- పట్టించుకోని అధికారులు
- రోడ్డుకు ఇరుప్రక్కల మెటీరియల్ కుప్పలు
- రేడియం ఇండికేటర్స్ లేకుండా కాంక్రీటు పనులు

03



07

## ఆదివాసీ ప్రజలను అభివృద్ధిలో నడిపిస్తాం

### ఎస్పీ రోహిత్ రాజు

జిల్లాలోని మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో నివసించే ఆదివాసీ ప్రజలకు పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, వారికి కనీస సౌకర్యాలను అందజేయటమే ప్రధాన లక్ష్యమని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు అన్నారు. ఈరోజు చర్ల మండలంలోని మావోయిస్టు ప్రభావిత సరిహద్దు గ్రామాలైన 20 గ్రామాలకు మినీ రైస్ మిల్లులను అందజేసిన కార్యక్రమంలో జిల్లా ఎస్పీ రోహిత్ రాజు పాల్గొన్నారు.



# భారీ వర్షం!

## తల్లాడలో అత్యధికంగా 6 సెంటీమీటర్ల వర్షపాతం

### జిల్లాలో సగటు వర్షపాతం 22.6 మిల్లీమీటర్లు

ఖమ్మం జిల్లాలో భారీవర్షం కురిసింది. గత 24 గంటల కాలంలో మోస్తరు నుంచి భారీ వర్షాలు నమోదయ్యాయి. నమోదైన వర్షపాతం ప్రకారం మొత్తం 474.2 మిల్లీమీటర్ల వర్షం జిల్లాలో కురిసింది. జిల్లాలో సగటు వర్షపాతం 22.6 మిల్లీమీటర్లు. తల్లాడ మండలంలో అత్యధికంగా 59.6 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. కోనిజర్లలో 40.2 మిల్లీమీటర్లు, పెనుబల్లిలో 38.4 మిల్లీమీటర్లు, ఎర్రుపాలెంలో 36.8 మిల్లీమీటర్లు, వైరాలో 36.4 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదయ్యాయి.

ఖమ్మం, మహా

02

**వర్షం నమోదైన ప్రాంతాలు**

ఎంకూరులో 32.4 మిమీ, మధిరలో 29.0 మిమీ, వేమ్సూరులో 23.6 మిమీ వర్షం నమోదైంది. బోనకల్‌లో 22.4 మిమీ వర్షం కురిసింది. రఘునాథపాలెం, చింతకాని, ఖమ్మం రూరల్, సత్తుపల్లి వంటి మండలాల్లో 14 నుంచి 20 మిల్లీమీటర్ల మధ్య వర్షపాతం నమోదైంది. మిగిలిన మండలాల్లో మోస్తరు వర్షపాతం నమోదైంది. సింగరేణి 9.8 మిమీ, కమేపల్లి 13.2 మిమీ, ముదిగొండ 13.6 మిమీ, కూసుమంచి, నేలకొండపల్లి తలతలగా 11.6 మిమీ, కల్లూరు 10.2 మిమీ, ఖమ్మం అర్బన్ 8.4 మిమీ వర్షపాతంతో చల్లబడిన ప్రాంతాలుగా నిలిచాయి.



# భారీ వర్షం!

## తల్లాడలో అత్యధికంగా 6 సెంటీమీటర్ల వర్షపాతం

### జిల్లాలో సగటు వర్షపాతం 22.6 మిల్లీమీటర్లు

**ఖమ్మం, మహా:** ఖమ్మం జిల్లాలో భారీవర్షం కురిసింది. గత 24 గంటల కాలంలో మోస్తరు నుంచి భారీ వర్షాలు నమోదయ్యాయి. నమోదైన వర్షపాతం ప్రకారం మొత్తం 474.2 మిల్లీమీటర్ల వర్షం జిల్లాలో కురిసింది. జిల్లాలో సగటు వర్షపాతం 22.6 మిల్లీమీటర్లు. తల్లాడ మండలంలో అత్యధికంగా 59.6 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. కోనిజర్లలో 40.2 మిల్లీమీటర్లు, పెనుబల్లిలో 38.4 మిల్లీమీటర్లు, ఎర్రుపాలెంలో 36.8 మిల్లీమీటర్లు, వైరాలో 36.4 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదయ్యాయి. ఈ మండలాల్లో వర్షం దంచికొట్టినట్లు స్పష్టంగా కనిపిస్తోంది. ఎంకూరులో 32.4 మిమీ, మధిరలో 29.0 మిమీ, వేమ్సూరులో 23.6 మిమీ వర్షం నమోదైంది. బోనకల్‌లో 22.4 మిమీ వర్షం కురిసింది. రఘునాథపాలెం, చింతకాని, ఖమ్మం రూరల్, సత్తుపల్లి వంటి మండలాల్లో 14 నుంచి 20 మిల్లీమీటర్ల మధ్య వర్షపాతం నమోదైంది. మిగిలిన మండలాల్లో మోస్తరు వర్షపాతం నమోదైంది. సింగరేణి 9.8 మిమీ, కమేపల్లి 13.2 మిమీ, ముదిగొండ 13.6 మిమీ, కూసుమంచి, నేలకొండపల్లి తలతలగా 11.6 మిమీ, కల్లూరు 10.2 మిమీ, ఖమ్మం అర్బన్ 8.4 మిమీ వర్షపాతంతో చల్లబడిన ప్రాంతాలుగా నిలిచాయి. రైతులు విత్తనాల నాటే ముందు వర్షం పడటం వల్ల సాగు ప్రారంభానికి ఆస్కారం ఏర్పడనుంది. రైతులలో ఆశాభావం పెరిగింది. వాతావరణ శాఖ వివరాల ప్రకారం, మరో రెండు మూడు రోజుల పాటు వర్షాలు పడే అవకాశం ఉందని సమాచారం. పిడుగులు పడే అవకాశం కూడా ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచనలిచ్చింది. మొత్తంగా ఈ వర్షాలు ఖమ్మం జిల్లా ఖరీఫ్ సాగుకు అద్భుతమైన ఆరంభంగా నిలిచాయి. జిల్లా వ్యాప్తంగా పర్యవేక్షణ కొనసాగిస్తూ, మండల స్థాయి అధికారులు వర్షపాతం వివరాలను సేకరిస్తూ వ్యవసాయ శాఖతో సమన్వయం చేసుకుంటున్నారు. వర్షాలు ఇంకా కొనసాగితే మట్టిలో తేమ మరింతగా పెరిగి, సాగు పనులకు అనుకూల వాతావరణం ఏర్పడే అవకాశం ఉంది.

## బాల కార్మికులను గుర్తించండి.. పాఠశాలల్లో చేర్పించండి

**ఖమ్మం, మహా:** బడి ఈడు బాలలందరూ బడిలోనే ఉండాలని బాల కార్మికులు గా ఎవరూ మిగిలిపోకూడదని జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు జూన్ 12 ప్రపంచ బాల కార్మిక వ్యతిరేక దినోత్సవం సందర్భంగా యాక్షన్ ఫర్ ఇంటిగ్రేటెడ్ డెవలప్మెంట్ (ఎయిడ్) సంస్థ ఆధ్వర్యంలో రూపొందించిన గోడ పత్రికను ఆయన బుధవారం తన చాంబర్లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యా సంవత్సరం ప్రారంభమైనందున బడి ఈడు పిల్లలందరినీ కూడా పాఠశాలలో చేర్పించాలని ఎవరు కూడా పని



ప్రదేశంలో ఉండవద్దని బాలలను ఎవరైనా పనిలో పెట్టుకుంటే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు. బడిబాట కార్యక్రమం ప్రారంభమైనందున ప్రజలు తల్లిదండ్రులు అధికారులు అందరూ కలిసి నూరు శాతం పాఠశాలలో నమోదు జరిగే విధంగా కృషిచేసి ఖమ్మం జిల్లాను బాల కార్మిక రహిత జిల్లాగా రూపొందించడానికి కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు శ్రీనివాస్ రెడ్డి మరియు శ్రీజ, బాలల సంక్షేమ కమిటీ చైర్పర్సన్ భారతరాణి జిల్లా సంక్షేమ అధికారి రాంగోపాల్ రెడ్డి డిప్యూటీ లేబర్ కమిషనర్ విజయభాస్కర్ రెడ్డి జిల్లా బాలల పరిరక్షణ అధికారిని విష్ణువందన యాంటీ హ్యూమన్ ట్రాకింగ్ యూనిట్ బాధ్యులు ఉదయ్ భాస్కర్ ఎయిడ్ సంస్థ జిల్లా కోఆర్డినేటర్ కే శ్రీనివాస్ సభ్యులు రవీందర్ రాందాస్ రవిచంద్ర ఉమెన్ హబ్ బాధ్యులు సమీన్ తదితరులు పాల్గొన్నారు



## ఈవిఎం గోడౌన్‌ను తనిఖీ చేసిన కలెక్టర్

**ఖమ్మం,మహా:** త్రైమాసిక తనిఖీల్లో భాగంగా కలెక్టరేట్ ఆవరణలో ఉన్న ఈ.వి.ఎం. గోడౌన్ ను జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి బుధవారం తనిఖీ చేశారు. ముందుగా ఈవిఎం గోడౌన్ సీల్ ను పరిశీలించి రాజకీయ ప్రతినిధులు, అధికారుల సమక్షంలో సీల్ తీసి లోపలికి వెళ్లి, ఈ.వి.ఎం., వి.వి.ప్యాట్లు ఉన్న గది లోపల పరిశీలన చేసి తిరిగి సీల్ వేయించారు. తనిఖీ రిజిస్టర్ లో జిల్లా కలెక్టర్ సంతకం చేసి, మాట్లాడుతూ, సీసీ కెమెరాల పని తీరును ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ, నిరంతరం అప్రమత్తంగా ఉండాలని సెక్యూరిటీ గార్డ్ కు తెలిపారు. జిల్లా కలెక్టర్ వెంట ఎన్నికల విభాగం పర్యవేక్షకులు సిహెచ్. స్వామి, కలెక్టరేట్ ఎన్నికల డిటి అన్సారీ, రాజకీయ పార్టీ ప్రతినిధులు ఆమ్ ఆద్మీ పార్టీ ప్రతినిధి పి. శ్రీనివాస్, బిజేపి పార్టీ ప్రతినిధి టి. రవీందర్, సి.పి.ఐ.(ఎం.) పార్టీ ప్రతినిధి ఆర్. ప్రకాష్, బి.ఆర్.ఎస్. పార్టీ ప్రతినిధి సతీష్ బాబు, టి.డి.పి. పార్టీ ప్రతినిధి పి. కృష్ణప్రసాద్, కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి ఏ. గోపాల్ రావు, అధికారులు, తదితరులు ఉన్నారు.

## ఎమ్మెల్యే పల్లా రాజేశ్వరరెడ్డిని పరామర్శించిన మాజీ ఎంపీ నామ



**ఖమ్మం, మహా:** ప్రమాదవశాత్తూ జారిపడి గాయపడి యశోద ఆసుపత్రి (సోమాజిగూడ)లో చికిత్స పొందుతున్న జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వరరెడ్డిని బీఆర్ఎస్ పార్టీ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు బుధవారం పరామర్శించారు. ఆయనతో పాటు ఎమ్మెల్సీ తాతా మధు, మాజీ ఎంపీ మన్నే శ్రీనివాసరెడ్డి, మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్‌రెడ్డి కూడా ఉన్నారు. ఈ సందర్భంగా పల్లా ఆరోగ్య పరిస్థితిని మాజీ ఎంపీ నామ అడిగి తెలుసుకొని, త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. మెరుగైన వైద్యం అందించాలని ఆసుపత్రి వైద్యులను కోరారు.

## ఎమ్మెల్యే పల్లాకు పరామర్శ



**ఖమ్మం, మహా:** ప్రమాదవ శాత్తు గాయపడి ఆస్పత్రిలో చేరిన ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డిని తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధ్యక్షు లు కల్వకుంట్ల చంద్రశేఖర రావు పరామర్శిం చారు. ప్రమాదవ శాత్తు కాలుకు గాయమై సోమాజీగూడ యశోదా ఆస్పత్రిలో చేరిన పల్లాను బుధవారం మధ్యాహ్నం కేసీఆర్ పరామర్శించి, మరింత మెరుగైన వైద్య సేవలు అందించాల్సిందిగా వైద్యులకు కోరారు. ఈ సందర్భంగా కేసీఆర్ వెంట మాజీ మంత్రులు హరీష్ రావు, ప్రశాంత్ రెడ్డి, ఎంపీ రవిచంద్ర, మాజీ ఎంపీలు బోయినపల్లి వినోద్ కుమార్,జోగినపల్లి సంతోష్ కుమార్ తదితర ప్రముఖులు ఉన్నారు.

# ఖమ్మం నగర అభివృద్ధిపై అధికారుల నిఘా పటిష్ఠం

**ఖమ్మం, మహా:** ఖమ్మం నగరపాలక సంస్థ పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనులపై అధికారుల నిఘా మరింత కఠినంగా మారుతోంది. నగరంలో వివిధ నిర్మాణాలు, పునరుద్ధరణ పనులపై ఇంజినీరింగ్ విభాగాధిపతులు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కలిసి విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. 4వ డివిజన్ పరిధిలో నిర్మాణంలో ఉన్న సీసీ రోడ్డును ఈ ఈ, డి ఇ పరిశీలించారు. పనుల పురోగతిపై సంతృప్తి వ్యక్తం చేసిన వారు, నాణ్యతకు ఎలాంటి రాజీపడొద్దని స్పష్టం చేశారు. అలాగే మల్లెమడుగు ప్రభుత్వ పాఠశాలలో గ్రావెల్ పనుల పురోగతిని, పిల్లలు ఎక్కడ చదువుకుంటున్నారన్న విషయాలను దగ్గర నుంచి పరిశీలించారు. అదే విధంగా 6వ డివిజన్‌లో ప్రసపాక హోటల్ పక్కన జరుగుతున్న సీసీ రోడ్డు నిర్మాణాన్ని ఈ ఈ తనిఖీ చేశారు. డిజైన్, డ్రెయినేజ్ వ్యవస్థ, పేవర్ బ్లాకుల అమరిక మొదలైన అంశాలపై అధికారుల దృష్టి సారించారు. రాజేంద్రనగర్ పార్కు, లకారం ట్యాంక్ బండ్ మెయిన్ డివైడర్ల పరిశీలనకు హార్టికల్చర్ ఆఫీసర్ రంగంలోకి దిగారు. డివైడర్ల మధ్యలో మొక్కల సంరక్షణ, చెత్త తొలగింపు పనులపై సమీక్ష జరిపారు. పార్కు నిర్వహణ నిబంధనలకు అనుగుణంగా ఉందా లేదా అన్నదానిపై స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినట్లు సమాచారం.




# విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకోవాలి



**నేలకొండపల్లి, జూన్ 11 మహా:** గురుకుల పాఠశాలలో చేరే విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తగిన చర్యలు తీసుకోవాలని పాలేరు నియోజకవర్గ స్పెషల్ ఆఫీసర్ ఎల్.రమేష్ సూచించారు. మండలం లోని సింగారెడ్డిపాలెం సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల ను బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. గురుకుల పాఠశాల ఆవరణ అంతా కలియ తిరిగారు. అడ్మిషన్ల గురించి ప్రిన్సిపాల్ ను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు గురుకులం లోకి వచ్చే సమయం కు అన్ని సిద్ధంగా ఉండాలని అన్నారు. పారిశుద్ధ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలని అన్నారు. శానిటేషన్, వంటలు, కూరగాయల కు సంబంధించిన కమిటీ సమావేశాలు నిర్వహించి తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.మెనూ లో నిర్లక్ష్యం చేయవద్దని అన్నారు. గురుకులాలలో ఉంటున్న విద్యార్థులకు ఇంట్లోనే ఉన్నట్లు భావన కల్పించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి ఎంపీడీఓ యం.యర్రయ్య, గురుకుల పాఠశాల ఇంచార్జీ ప్రిన్సిపాల్ శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

# ఇష్టారాజ్యంగా డివైడర్ నిర్మాణాలు



**దమ్మపేట ,జూన్ 11 మహా :** మండల కేంద్రంలో డివైడర్ పనులు వేగవంతంగా జరుగుతున్నాయని సంతోష పడే కంటే ,ఆ పనుల వలన ప్రమాదాలు ముంచుకొస్తున్నాయని చెప్పడంలో ఎటువంటి అతిశయోక్తి లేదు. అభివృద్ధి పనుల వలన ప్రజలకు మేలు జరగాలే గానీ కీడు తలపెట్టడం సరైంది కాదని ప్రజలు చర్చించుకుంటున్నారు. కోట్ల రూపాయల నిధులతో ఇష్టారాజ్యంగా డివైడర్ పనులు చేసుకుపోతున్నారే తప్ప కనీసం తీసుకోవాల్సిన జాగ్రత్తలు , నిబంధనలు పాటించడం లేదని కొందరు యువకులు జిల్లా కలెక్టరేట్ లో ఫిర్యాదులు చేశారు. మ్రొక్కుబడిగా పనులు పూర్తి చేసుకుంటూ స్థానికంగా ఉన్న ప్రజలను పలు ఇబ్బందులకు గురి చేస్తున్నారంటూ పలువురు ఆరోపిస్తున్నారు. ఇదే విషయంపై మందలపల్లి కి చెందిన కొందరు యువకులు ప్రారంభ దశలోనే పనులను అడ్డుకున్నారు. సంబందించిన శాఖాధికారులను ఫోన్ ద్వారా ప్రశ్నించినప్పటికి స్పందన కరువైందని యువకులు మొరపెట్టుకున్నారు.ఎట్టకేలకు అధికారులు స్పందించి నాణ్యత లేని కట్టడాన్ని తొలగించి ,దాని స్థానంలో నూతన నిర్మాణం చేపట్టాలని ఆదేశించి నప్పటికి ఆదిశగా ఎటువంటి చర్యలు తీసుకోలేదని యువత నిరాశ వ్యక్తం చేస్తున్నారు. డివైడర్ పనులను అతి నిర్లక్ష్యంగా చేస్తుండటంతో యువకుల ప్రాణాలు గాలిలో కలవడానికి పరోక్షంగా కారకులయ్యారని స్థానికులు ఆగ్రహిస్తున్నారు. డివైడర్ పనుల కోసం అందుబాటులో ఉంచుకోవాల్సిన మెటీరియల్ ను విచ్చలవిడిగా అవసరాలకు మించి రోడ్లపై కుప్పలుగా ఉంచారని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీని వలన ద్విచక్ర వాహన దారులు ,ఇతరులకు రోడ్ల పై ప్రయాణం గాలిలో దీపంలా మారిందని స్థానికులు తీవ్రంగా నిరసన వ్యక్తం చేస్తున్నారు. నెల రోజుల వ్యవధిలోగానే ఇద్దరు యువకులు ప్రమాదానికి గురయ్యారు.

## రోడ్డుకు ఇరువైపులా మట్టికుప్పలు

డివైడర్ పనులంటేనే చాలా సమయా భావం తో కూడుకున్న పనులు. ఈ పనులను చేయాలంటే కాంట్రాక్టర్లు అధిక సంఖ్యలో వర్కర్లను నియమిం చుకొని త్వరితగతిన పనులు పూర్తి చేయాల్సి ఉంటుంది. పనులు చేసే సమయంలో అక్కడి వరకు సరిపడా మెటీరియల్ తీసుకోవాల్సి ఉండగా ,ఇష్టానుసారంగా రోడ్లపై మట్టి ,కాంక్రీటు, ఇసుక కుప్పలను నిల్వ చేసి ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతు న్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి.

## కాంట్రాక్టర్లు లేరు... అధికారులు లేరు..

కోట్ల రూపాయల కాంట్రాక్టు పనులు జరుగుతుంటే పనుల దగ్గర కనీసం అధికారులు గానీ ,కాంట్రాక్టర్లు గానీ లేకుండా ఇష్టారాజ్యంగా పనులు కొనసాగిస్తున్నారు. నాణ్యత గురించి లేదా పరిమాణాల గురించి తప్పుడు పద్ధతులు పాటిస్తే ఎవరిని అడగాలనే విషయం లో స్పష్టత లేదు. అధికారులు పట్టించుకోకపోవడంతో వర్కర్లు తమ ఇష్టానుసారంగా పనులు పూర్తి చేస్తున్నారు. కనీసం వాటరింగ్ చేయడం లో కూడా అలసత్వం వహిస్తున్నారు. ఒక రోజు ముందు నిర్మాణాలు చేసిన వాటికే వాటరింగ్ చేస్తున్నారే గానీ , రెండురోజులు దాటిన నిర్మాణం వైపు కన్నెత్తి కూడా చూడటం లేదనే ఆరోపణలు బాగా వినిపిస్తున్నాయి.

# జూనియర్ కళాశాల భవన నిర్మాణ పనులు ప్రారంభం

**కారేపల్లి, మహా:** కారేపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో తరగతి గది నిర్మాణ పనులను బుధవారం ప్రారంభించారు. వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్‌నాయక్ సహకారంతో కళాశాలలో తరగది గదుల మరమ్మత్తులకు రూ.30లక్షలు మంజూరైనాయి. అట్టి నిధులతో చేపట్టిన పనులను కళాశాల ప్రిన్సిపాల్ నోముల విజయకుమారి ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ కళాశాలలో తరగతి గదులు విషయమై వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్‌నాయక్ దృష్టికి తీసుకెళ్లటంతో స్పందించి నిధులు మంజూరు చేయించారన్నారు. ఎమ్మెల్యేకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు. కళాశాలలో 2025%-%26 విద్యాసంవత్సరానికి ఇప్పటి వరకు నూతనంగా 110 ప్రవేశాలు చేయించినట్లు తెలిపారు. అడ్మిషన్ల ప్రక్రియలో జిల్లాలో మొదటి స్థానంలో ఉన్నామని ఇంటర్ విద్యాశాఖ డైరక్టర్, డీఐఈవో ప్రశంసలు పొందినట్లు తెలిపారు. సమిష్టి కృషితో కళాశాల పురోగాభివృద్ది సాధించటం జరుగుతుందన్నారు. ఈకార్యక్రమంలో అధ్యపకులు దుర్గాప్రసాద్, వనిత, యాకయ్య, శ్రీనివాసరావు, అనంద్ తదితరులు పాల్గొన్నారు.



# వరదల సమయంలో అవగాహన

**మహా - రూరల్:** భారీ వర్షాలు, వరదల సమయంలో లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందని ఖమ్మం రూరల్ మండల తాసీల్దార్ పి.రాంప్రసాద్ అన్నారు. బుధవారం మండలంలోని తీర్థాల గ్రామంలో వివిధ శాఖల అధికారులు గ్రామ ప్రజలతో రాష్ట్ర విపత్తుల నిర్మూలన స్పందన విభాగం (ఎస్డీఆర్ఎఫ్) అవగాహన సదస్సు నిర్వహించారు. భారీ వర్షాలు, వరదల సమయంలో లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందని ఖమ్మం రూరల్ మండల తాసీల్దార్ పి.రాంప్రసాద్ అన్నారు. బుధవారం మండలంలోని తీర్థాల గ్రామంలో వివిధ శాఖల అధికారులు గ్రామ ప్రజలతో రాష్ట్ర విపత్తుల నిర్మూలన స్పందన విభాగం (ఎస్డీఆర్ఎఫ్) అవగాహన సదస్సు నిర్వహించారు.

# కరెంట్ షాక్‌తో రైతు మృతి



**కూసుమంచి, జూన్ 11, మహా:** కూసుమంచి మండలం జక్కేపల్లి గ్రామంలో విషాదం నెలకొంది. మోటార్ ఆన్ చేసేందుకు వెళ్ళిన ఓ రైతు కరెంట్ షాక్ తగిలి మృతి చెందిన సంఘటన బుధవారం చోటుచేసుకుంది. కుటుంబ సభ్యులు పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసిన వివరాల ప్రకారం. జక్కేపల్లి గ్రామానికి చెందిన దుస్సా ముత్తయ్య(55) ఏటి దగ్గర ఉన్న మోటర్ ఆన్ చేయడానికి వెళ్లి ప్రమాదవశాత్తు కరెంట్ షాక్ తగలడంతో చనిపోయినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఇట్టి విషయంపై అతని కుమారుడు దుస్సా బాలకృష్ణ కూసుమంచి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా, తక్షణమే స్పందించిన కూసుమంచి ఎస్ఐ నాగరాజు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఖమ్మం ప్రభుత్వాసుపత్రిలోని శవపరీక్షా కేంద్రానికి పంపించారు.

FOLLOW: @ANNTELUGU
12-6-2025
WWW. EPAPER.MAHAADAILY.COMa
భద్రాద్రి కొత్తగూడెం
మహా పత్రిక
ANN తెలుగు

# చివరి ఆయకట్టు వరకు నీరు అందించాలి

## ప్రతి ఆవాసానికి స్వచ్ఛమైన త్రాగునీరు అందించాలి

- ప్రజలకు సరఫరా చేసే త్రాగునీరు నాణ్యతను రెగ్యులర్ గా పరీక్ష చేయాలి
- పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖ జాయింట్ సెక్రటరీ, ఆర్థిక సలహాదారు సంజీత్



**ఖమ్మం,మహా:** చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందించేందుకు సమన్వయంతో పని చేయాలని కేంద్ర గృహ నిర్మాణ, పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖ జాయింట్ సెక్రటరీ, ఆర్థిక సలహాదారు సంజీత్ అన్నారు. బుధవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో కేంద్ర గృహనిర్మాణ, పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖ జాయింట్ సెక్రటరీ, ఆర్థిక సలహాదారు, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ లతో కలిసి ప్రధానమంత్రి కృషి సంచయి యోజన (పీ.ఎం.కే.ఎస్.వై), జల్ జీవన్ మిషన్ (జె.జె.ఎం) ప్రాజెక్టులపై ఇరిగేషన్, మిషన్ భగీరథ, సంబంధిత జిల్లా అధికారులతో సమీక్షించారు. ఖమ్మం జిల్లాలో పీ.ఎం.కే.ఎస్.వై. క్రింద చేపట్టిన వివిధ ప్రాజెక్టు పనుల పురోగతి వివరాలు, మిషన్ భగీరథ, జల్ జీవన్ మిషన్ ప్రాజెక్టు వివరాలను స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా జాయింట్ సెక్రటరీ సంజీత్ మాట్లాడుతూ చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందించే విధంగా ప్రాజెక్టుల పెండింగ్ పనులను పూర్తి చేసేందుకు అవసరమైన సహాయ, సహకారాలు అందించాలనే ఉద్దేశ్యంతో కేంద్ర ప్రభుత్వం పలు చర్యలు చేపట్టిందని అన్నారు. ఖమ్మం జిల్లాలో క్షేత్ర స్థాయి పర్యటనలో మిషన్ భగీరథ ద్వారా ప్రజలకు సరఫరా చేసే నీటి నాణ్యత చాలా బాగా ఉందని, రెగ్యులర్ గా శుద్ధి చేసిన త్రాగునీరు ప్రజల ఇంటి వద్దకు సరఫరా చేస్తున్నందుకు వారు కూడా చాలా సంతోషంగా ఉండటం గమనించామని అన్నారు. ప్రతి ఆవాసానికి స్వచ్ఛమైన త్రాగునీరు అందించాలని, ప్రజలకు సరఫరా చేసే మంచినీటి నాణ్యత ను గ్రామ పంచాయతీ పరిధిలో రెగ్యులర్ గా పరీక్ష చేసేలా వ్యవస్థ ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. చివరి ఇంటి వరకు త్రాగు నీటి సరఫరా అవుతుందా, అక్కడ నీటి నాణ్యత ఎలా ఉంది వంటి అంశాలు గ్రామపంచాయతీ ద్వారా పర్యవేక్షించాలని అన్నారు. ప్రాజెక్టు నిర్మాణ సమయంలో తయారు చేసిన డిపిఆర్ లక్ష్యాల ప్రకారం ఆయకట్టుకు సాగునీరు అందుతుందా లేదా పరిశీలించాలని అన్నారు. ఎస్సారెస్పీ ప్రాజెక్టు రావడం వల్ల రైతులకు వచ్చిన అదనపు ఆదాయం, సాగు పద్ధతులలో మార్పు, మారిన పంటలు వంటి అంశాలపై స్టడీ చేసి రిపోర్టు అందించాలని ఆయన సూచించారు. ఖమ్మం జిల్లా పరిధిలో నీటిపారుదల ప్రాజెక్టు సాగునీరు సరఫరా కోసం పెండింగ్ పనులు ఏమైనా ఉంటే వాటిని పూర్తి చేసేందుకు కేంద్రం సహకరిస్తుందని, కేంద్రం నుంచి ఎటువంటి సహాయం కావాలో ప్రణాళికలు తయారు చేసి ప్రతిపాదనలు అందించాలని కోరారు. ఈ సమావేశంలో సి.జి.డబ్ల్యూ.బి. టెక్నికల్ అధికారి టి. మాధవ్, సి.డబ్ల్యు.సి. టెక్నికల్ అధికారి రూపేష్, ఇరిగేషన్ శాఖ చీఫ్ ఇంజనీర్ డి.వి. రమేష్ బాబు, సూపరింటెండింగ్ ఇంజనీర్ ఎన్. శివధర్మ తేజ, మిషన్ భగీరథ ఎస్.ఈ. శేఖర్ రెడ్డి, జెడ్పీ సి.ఈ.ఓ. దీక్షా రైనా, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి సన్యాసయ్య, జిల్లా పంచాయతీ అధికారి ఆశాలత, జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య, నీటి పారుదల శాఖ ఇంజనీర్లు, మిషన్ భగీరథ, వ్యవసాయ శాఖ అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆపద మిత్రలకు విపత్తులు ఎదుర్కోవడంపై శిక్షణా

**ఖమ్మం,మహా:** ఆపద మిత్రలకు విపత్తులు ఎదుర్కోవడంపై జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఆదేశాల మేరకు బుధవారం జెడ్పీ సమావేశ మందిరంలో ఎన్.డి.ఆర్.ఎఫ్. సభ్యులు ఆర్. మాధిలేటి ఆధ్వర్యంలో శిక్షణ అందించడం జరిగింది. ఈ శిక్షణ కార్యక్రమంలో విపత్తులు సంభవించినప్పుడు ఎలా ఎదుర్కోవాలి అనే అంశంపై అవగాహన కల్పించారు. వరదలు, అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు అందుబాటులో ఉన్న వనరులతో ఏ విధంగా బయటపడవచ్చు, సిపిఆర్ ఎలా చేయాలి, దాని ప్రాముఖ్యత వంటి అంశాలను పూర్తిస్థాయిలో వివరించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో ఆపద మిత్రలు, గ్రామీణ అభివృద్ధి సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి



**నేలకొండపల్లి, జూన్ 11 మహా:** అంగన్వాడీ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని రాజేశ్వరపురం టీచర్ బీ.కల్పన సూచించారు. రాజేశ్వరపురం లో బుధవారం అమ్మ మాట అంగన్వాడీ బాట కార్యక్రమం ను నిర్వహించారు. చిన్నారుల తల్లిదండ్రుల తో సమావేశం ను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు...అంగన్వాడీ కేంద్రాలలో అందించే పౌష్టికాహారం ను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మూడేళ్లు దాటిన పిల్లలను గుర్తించి వారి ఇళ్ల ను సందర్శించి కేంద్రాలలో చేరాలని కోరుతున్నట్లు తెలిపారు. 5 ఏళ్లు దాటిన చిన్నారులను పాఠశాలలో చేర్పించనున్నట్లు పేర్కొన్నారు. గువ్వలగూడెం లో ఏసీడీపీవో రత్నకుమారి, సూపర్వైజర్ నాగమణి, టీచర్లు పుష్ప, రమాదేవి పాల్గొన్నారు.



## టియుసిఐ రాష్ట్ర ప్రథమ మహాసభ పోస్టర్ ఆవిష్కరణ

**ఖమ్మం సిటీ, మహా:** ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా రాష్ట్ర ప్రథమమహాసభ జూన్ 21, 22 తేదీలో నిజామాబాదు లో జరుగుతున్నాయి ఈ సభలను జయప్రదం చేయాలని టి యు సి ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి జి రామయ్య అన్నారు బుధవారం ఖమ్మం బైపాస్ రోడ్డులో మార్బుల్ హమాలీల వద్ద రాష్ట్ర మహాసభల పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరిగింది అనంతరం జి రామయ్య మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా అభివృద్ధి చెందిన, చెందుతున్న దేశాలు కార్మికుల శ్రమను గుర్తిస్తూ, వారికి పనికి తగ్గ వేతనం, సమాజంలో గౌరవం ఇస్తున్నాయి. ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో టి యు సి ఐ , ఖమ్మం ఏరియా కమిటీ కార్యదర్శి కె శ్రీనివాస్ అధ్యక్షులు ములకలపల్లి లక్ష్మీనారాయణ నాయకులు శ్రీను రమేష్ రవి బజారు రవీందర్ నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు

## అమాయక ఆదివాసీలపై యుద్ధం ప్రకటించిన మోడీ, షా



**భద్రాద్రి కొత్తగూడెం, జూన్ 11 (మహా):** మధ్యభారతంలోని అమాయక ఆదివాసీ గిరిజనులపై ప్రధాని మోడీ, హెూమ్ మంత్రి అమిత్ షా యుద్ధం ప్రకటించి హత్యాకాండకు పాల్పడుతోందని, ఈ చర్యలను దేశ ప్రజలు ముక్తకంఠంతో ఖండించాలని సిపిఐ భద్రాద్రి జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, న్యూ డెమోక్రసీ రాష్ట్ర నాయకులు ఆవునూరి మధు, సీపీఎం జిల్లా నాయకులు రేపాకుల శ్రీనివాస్, టిజెఎస్ జిల్లా నాయకులూ మల్లెల రామనాధం, మాస్ లైన్ జిల్లా నాయకులు జాటోత్ కృష్ణ, కాంగ్రెస్ నాయకులు గౌస్ పాషా, బిఆర్ఎస్ జిల్లా నాయకులు అనుదీప్, బిఎస్పి జిల్లా నాయకులు కురుమళ్ల శంకర్, టిపిఎఫ్ జిల్లా నాయకులు ప్రశాంత్ పిలుపునిచ్చారు. మంగళవారం 'శేషగిరిభవన్'లో జరిగిన వామపక్ష, విపక్షాల ఆధ్వర్యంలో జరిగిన సదస్సులో నాయకులు మాట్లాడారు. భారత రాజ్యాంగాన్ని, ఆదివాసీ చట్టాలను కేంద్రప్రభుత్వం ఉల్లంఘించి 'ఆపరేషన్ కగార్' పేరుతో దుర్మార్గపు చర్యలకు పాల్పడుతోందని, అమాయక ఆదివాసీ బిడ్డలను పొట్టనపెట్టుకుంటోందని ఆరోపించారు. సమావేశంలో నాయకులు చంద్రగిరి శ్రీనివాసరావు, కంచర్ల జమలయ్య, వాసిరెడ్డి మురళి, వంగ వెంకట్, భూక్యా శ్రీనివాస్, కె రత్నకుమారి, ఫహీమ్, కె ఉమర్, కల్తీ వెంకటేశ్వర్లు, సతీష్, గోపాల్ రావు, దేవదానం, భూక్యా రమేష్, కృష్ణయ్య, సంజీవ్, నాగమణి పాల్గొన్నారు.

## విద్యార్థికి ఆర్థిక చేయూతనందించిన యస్.బి.ఐ.టి.



**ఖమ్మం సిటీ, మహా:** ప్రకృతి వైపరీత్యం వల్ల తల్లిదండ్రులను కోల్పోయిన తమ కళాశాల విద్యార్థి షేక్ షరీఫ్ కు ఆర్థికంగా చేయూతను అందించినట్లు కళాశాల ఛైర్మన్ గుండాల కృష్ణ ఒక ప్రకటనలో తెలియజేశారు. గత సంవత్సరం ఖమ్మం ను ముంచెత్తిన వరదలలో కూసుమంచి మండలం పాలేరు నాయకనూడెం వద్ద కళాశాల విద్యార్థి షరీఫ్ తల్లిదండ్రులైన షేక్ యాకూబ్ మరియు షేక్ సైదాభీ ఇద్దరూ మృతి చెందటంతో ఒంటరిగా మిగిలిన విద్యార్థి చదువులకు ఇబ్బంది కలగకుండా ఉండేలా నేషనల్ ఇన్సురెన్స్ ద్వారా 2 లక్షల రూపాయల చెక్కును బుధవారం కళాశాలలో విద్యార్థికి అందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అకడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్ కుమార్, గంధం శ్రీనివాసరావు, డా ఎ.వి.వి. శివ ప్రసాద్, డా? జె. రవీంద్రబాబు, డా? యన్. శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ బడులలో నాణ్యమైన విద్యను అందిస్తున్నాం

**కల్లూరు, మహా:** ప్రభుత్వ బడులలో నాణ్యమైన విద్యను అందిస్తున్నామని, ప్రజలు ప్రభుత్వ పాఠశాలలపై నమ్మకం ఉంచి పిల్లలను పంపాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. బుధవారం బడిబాట కార్యక్రమంలో భాగంగా కల్లూరు మండలంలోని ఓబుల్ రావు బంజర గ్రామంలో గతంలో మూతబడిన ప్రాథమిక పాఠశాలను గ్రామ ప్రజలు, తల్లిదండ్రుల సమక్షంలో పండుగ వాతావరణంలో బడి పిల్లలతో కలిసి జిల్లా కలెక్టర్ పునః ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలను చేర్పించాలని, ప్రైవేట్ కంటే మెరుగ్గా ఇక్కడ విద్య అందిస్తున్నామని అన్నారు.

# తేజా మిర్చికి చేదు రోజులు

## 13 వేలకే పరిమితమైన మిర్చి ధర ... ఊసే లేని ఎగుమతులు

### నిరాకరించిన చైనా ... దిగాలుపడ్డ రైతన్న... తేజా మిర్చి భవిష్యత్తు ప్రశ్నార్థకం



**ఖమ్మం, మహా:** తెలుగు రాష్ట్రాల మిర్చి రైతులు ఈ సీజన్‌లో నమ్మకంతో సాగు చేసిన తేజా మిర్చికి అంతర్జాతీయ మార్కెట్‌లో ఊహించిన స్థాయిలో ఆదరణ లేకపోవడంతో తీవ్రంగా నిరాశ చెందిన పరిస్థితి నెలకొంది. ముఖ్యంగా చైనాలోనే తేజా మిర్చి సాగు విస్తీర్ణం పెరగడం, దాంతో పాటు దిగుమతులపై ఆ దేశం ఆంక్షలు విధించడం వల్ల భారత్ నుంచి ఎగుమతులు తగ్గిపోయాయి. గత ఏడాది క్వింటాలకు రూ.20 వేల పైన ధర పలికిన నేపథ్యంలో ఈ ఏడాది అధిక ఉత్సాహంతో సాగు చేసిన రైతుల ఆశలు గాల్లో కలిసిపోయాయి. ప్రస్తుతం క్వింటాల్‌కు గరిష్ఠంగా రూ.13 వేల మాత్రమే లభిస్తుండటం, అది కూడా నాణ్యమైన మిర్చికే పరిమితమవుతుండటం వారి ఇబ్బందులను రెట్టింపు చేస్తోంది. ఖమ్మం జిల్లాలోని కోల్డ్ స్టోరేజీల్లో లక్షల బస్తాల మిర్చి నిల్వ ఉన్నా, అన్‌సీజన్ సమయాల్లోనూ ధరలు మెరుగవకపోవడం ఆర్థికంగా రైతులను కుంగదీస్తోంది. మార్కెట్‌ను ఆధారపడి వ్యవసాయం చేసేవారికి ఇది మరో కఠిన సవాలుగా మారింది. తెలుగు రాష్ట్రాలతోపాటు కర్ణాటకలో అధికంగా సాగు చేసే తేజా రకం ఎర్ర మిర్చి పట్ల విదేశీ మార్కెట్లలో పెద్దఎత్తున డిమాండ్ ఉండే విషయం తెలిసిందే. ముఖ్యంగా చైనా, మలేషియా, థాయ్‌లాండ్, బంగ్లాదేశ్, సింగపూర్ దేశాలు భారత తేజా మిర్చిని ఎగుమతిదారుల ద్వారా కొనుగోలు చేస్తూ వచ్చాయి. అయితే ఈ ఏడాది చైనాలో స్వయంగా తేజా మిర్చి సాగు విస్తీర్ణం పెరగడంతో, అక్కడి దిగుమతి అవసరాలు తక్కువయ్యాయి. ఫలితంగా భారత ఎగుమతిదారులకు అంతర్జాతీయ ఆర్డర్లు భారీగా రాకుండా పోయాయి. ఈ ప్రభావం భారతదేశంలోని ప్రధాన మిర్చి మార్కెట్లపై స్పష్టంగా కనిపిస్తోంది. ఖమ్మం, గుంటూరు, వరంగల్ వంటి మార్కెట్లలో నాణ్యమైన మిర్చికే క్వింటాల్‌కు గరిష్ఠంగా రూ.13 వేలు మాత్రమే లభిస్తోంది. మాదిరిగా ఉన్న మిర్చికి రూ.12 వేలూ, నాసిరకం మిర్చికి రూ.11 వేలకే పరిమితం అవుతోంది. గతేడాది ధరలు రూ.20 నుంచి రూ.23 వేలు పలికిన నేపథ్యంలో రైతులు కోల్డ్ స్టోరేజీలపై నమ్మకం పెట్టుకొని తమ ఉత్పత్తిని నిల్వ చేశారు. ఖమ్మం జిల్లాలోని 40 స్టోరేజీలలో ఏకంగా 48 లక్షల బస్తాల మిర్చి నిల్వగా ఉండడం అదే నిరూపణ.సీజన్ ఆరంభంలోనుంచే ధరలు పడిపోతున్నా, అన్‌సీజన్‌లో ఎగుమతుల వలన ధరలు పెరుగుతాయని రైతులు ఆశించారు. కానీ జూన్‌లోనూ ధరలు పెరగకపోవడం ఆశలపై నీళ్లు చల్లింది. గత నవంబర్‌లో రూ.18 వేలుగా ఉన్న ధర డిసెంబర్‌లో రూ.16,500కి పడిపోయింది. జనవరిలో కొత్త పంట రాగా రూ.15,500 పలికి, ఫిబ్రవరిలో రూ.14,200కి తగ్గింది. మార్చిలో మరింతగా రూ.14 వేలకు చేరగా, ఏప్రిల్, మేలో రూ.13,500 నుంచి రూ.14 వేల మధ్యే నిలిచిపోయింది. ఇప్పటికీ ధరలు పెరగకపోవడంతో రైతులు ఆందోళనకు గురవుతున్నారు. రైతులపై తీవ్ర ప్రభావం చూపుతున్న ఈ పరిస్థితికి ప్రాథమికంగా రెండు కారణాలు ఉన్నాయి. ఒకటి %–% అంతర్జాతీయ మార్కెట్లో పోటీగా చైనాలో తేజా మిర్చి సాగు విస్తరించడం. రెండోది %–% దేశీయంగా అధిక ఉత్పత్తి కావడం. ఈ రెండింటి కలయిక వల్ల ధరలు నియంత్రణలో లేకుండా పడిపోతున్నాయి. మార్కెట్ బలహీనత కారణంగా ప్రభుత్వ మద్దతు ధర వ్యవస్థపై రైతులు మరింతగా ఆశ్రయిస్తున్నారు.

## తీర్థాల గ్రామంలో విపత్తులపై అవగాహన సభ



**ఖమ్మం రూరల్, మహా:** మ్మం రూరల్ మండలంలోని తీర్థాల గ్రామంలో బుధవారం భారీ వర్షాలు, వరదల నేపథ్యంలో ప్రజలలో విపత్తులపై అవగాహన కల్పించే ఉద్దేశంతో రాష్ట్ర విపత్తుల నిర్మూలన స్పందన విభాగం ఆధ్వర్యంలో ప్రత్యేక అవగాహన సదస్సు జరిగింది. తాసీల్దార్ పి. రాంప్రసాద్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, ఎస్ డి ఆర్ ఎఫ్ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు. హైదరాబాద్ నుంచి వచ్చిన బృందం సభ్యులు ముందుగా మున్నేరు నదికి ఆనుకుని ఉన్న పరివాహక ప్రాంతాలను నిశితంగా పరిశీలించారు. అనంతరం తీర్థాల శివాలయం ఆవరణలో జరిగిన అవగాహన సదస్సులో తాసీల్దార్, సర్కిల్ ఇన్‌స్పెక్టర్ జానయ్య ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు.వర్షాకాలానికి ముందుగా లోతట్టు ప్రాంతాలను గుర్తించి, అక్కడి ప్రజలకు ముందస్తుగా సూచనలు అందించేందుకు కలెక్టర్ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు తాసీల్దార్ తెలిపారు. వరదల సమయంలో ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా ఉండేందుకు గ్రామ, మండల స్థాయిలో ఆపత్ మిత్ర కమిటీలు ఏర్పాటు చేయడమైందని, వాటిలో గ్రామ పెద్దలు, యువత, వివిధ శాఖల అధికారులు సభ్యులుగా ఉండటం వల్ల సమగ్ర చర్యలు తీసుకోవచ్చని వివరించారు. ఈ అవగాహన కార్యక్రమంలో రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ క్రాంతి, ఇరిగేషన్, వైద్య ఆరోగ్య శాఖ, ఐసిడిఎస్ అధికారులు, ఎస్ఐలు, సిబ్బంది, తీర్థాల పంచాయతీ కార్యదర్శులు, గ్రామ మాజీ ఎంపీటీసీ కళ్లెం వెంకటరెడ్డి, దేవాలయం మాజీ చైర్మన్ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల ప్రవేశాల సంఖ్యను పెంచాలి



**నేలకొండపల్లి, జూన్ 11 మహా:** విద్యార్థుల ప్రవేశాల సంఖ్య ను పెంచాలని నేలకొండపల్లి మండల విద్యాశాఖాధికారి బీ.చలపతిరావు సూచించారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులకు, మధ్యాహ్న భోజనం వర్కర్స్, స్వచ్ఛ మిత్ర లకు బుధవారం అవగాహన సదస్సు ను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు....ప్రభుత్వ పాఠశాల సంఖ్య ను పెంచాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. ప్రభుత్వ బడిని బలోపేతం చేసేందుకు ఉపాధ్యాయులు సమిష్టి కృషి అవసరం ఉన్నారు. ఎక్కువగా విద్యార్థులను చేర్పించిన వారిని గుర్తించి సన్మానం చేస్తామని అన్నారు. మధ్యాహ్నం భోజనం లో ఎలాంటి లోటు పాట్లు లేకుండా విద్యార్థులకు రుచికరమైన భోజనం ను అందించిన ఏజెన్సీ లకు, అదే విధంగా పాఠశాలలను పరిశుభ్రంగా ఉంచిన స్వచ్ఛ ' మిత్ర లకు ఆగస్టు 15 న ఘనంగా సన్మానం చేస్తామని అన్నారు. విధుల పట్ల బాధ్యతయుతంగా వ్యవహరించి ప్రభుత్వ పాఠశాలలను నిలబెట్టుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. ఈ సమావేశంలో సీఆర్పీలు ప్రసాద్, వెంకటేశ్వర్లు, ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు, మధ్యాహ్నం భోజనం వర్కర్స్, స్వీపర్స్ తదితరులు పాల్గొన్నారు.

## డిజిఎం (పర్సనల్) వెల్ఫేర్ భాధ్యతలు స్వీకరించిన నారాయణ రావు



**భద్రాద్రి కొత్తగూడెం, జూన్ 11 (మహా):** సింగరేణి కంపెనీ వ్యాప్తంగా వివిధ ఏరియాలలో వివిధ హెూదాలలో పనిచేసి, డిజిఎం పర్సనల్ (వెల్ఫేర్) గా నియమితులైన కేసా నారాయణ రావు బుధవారం రోజున పదవీ భాద్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా కార్పొరేట్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ సిబ్బంది వారికి సాదరంగా స్వాగతం పలికారు. తరువాత వెల్ఫేర్ విభాగంలో జరిగే కార్యక్రమాలపై డివైపిఎంలు మరియు సిబ్బంది లతో సమీక్ష జరిపారు. అదే విధంగా కొత్తగూడెం ఏరియా డిజిఎం(పర్సనల్) గా పనిచేస్తూ కార్పొరేట్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ సిపిఆర్ఎంఎస్ సెల్ కు బదిలీపై వచ్చిన బి.శివ కేశవ రావు పదవీ భాద్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా వెల్ఫేర్ డిపార్ట్మెంట్ అధికారులు మరియు సిపిఆర్ఎంఎస్ సెల్ సిబ్బంది వారికి స్వాగతం పలికారు.ఈ కార్యక్రమాలలో జిఎం(పర్సనల్) వెల్ఫేర్ అండ్ సిఎస్ఆర్ జి.వి.కిరణ్ కుమార్, ఏజిఎం (పర్సనల్) జి.రాజేంద్ర ప్రసాద్, డిజిఎం(పర్సనల్) లు కేసా నారాయణ రావు, బి.శివ కేశవ రావు, ముకుంద సత్యనారాయణ, డివై.పిఎం లు కే.శివ కుమార్, జి.కే.కిరణ్ కుమార్, మేనేజ్మెంట్ ట్రైనీ(పర్సనల్) కే.ఉదయ్ కుమార్, కార్పొరేట్ వెల్ఫేర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల్లో విశ్వాసం పెంపొందించేలా వ్యాపారం నిర్వహించాలి



**ఖమ్మం, మహా:** ప్రజల్లో విశ్వాసం పెంపొందించేలా న్యాయబద్ధంగా మహిళా సంఘాలు వ్యాపారం నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. బుధవారం ఖమ్మం నగరంలో ఉన్న మహిళా మార్ట్ ను జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సందర్శించారు. మహిళా మార్ట్ నిర్వహణలో మహిళలు ఎదుర్కొన్న అనుభవాలను, ఇంకా ప్రభుత్వ పరంగా ఏమైనా సౌకర్యాలు కావాలని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. వ్యాపారం విస్తరించేందుకు కొత్త, కొత్త ఆలోచనలు, కొనుగోలుదారులకు అవసరమైన ఉత్పత్తులను ఉంచే విధంగా ఏర్పాటు చేస్తూ వారి యొక్క సలహాలను తీసుకోవాలని మహిళా సభ్యులకు కలెక్టర్ సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ కల్తీలేని నాణ్యమైన పదార్ధాలు సరసమైన ధరలకు ఖమ్మం మహిళా మార్ట్ లో లభిస్తాయనే నమ్మకం ప్రజలలో ఏర్పడుతున్నదని, దానిని నిలబెట్టుకోవాలని కలెక్టర్ సూచించారు. మన దగ్గర ప్యాకింగ్ కూడా అద్భుతంగా జరుగుతుందని, ఇదే విధానం కొనసాగించాలని అన్నారు.

06
FOLLOW: @ANNTELUGU
12-6-2025
WWW. EPAPER.MAHAADAILY.COM
భద్రాద్రి కొత్తగూడెం
మహా పత్రిక
ANN తెలుగు

# బ్రాండెడ్ విత్తనాలపై బ్లాక్ మైలింగ్ ఆట

## డీలర్లపై రాజకీయ నేతల బెదిరింపు కలకలం

### మా కంపెనీ విత్తనాలే అమ్మాలి... లేకుంటే భయపెడతాం!

### వ్యాపారదారులపై విత్తన మాఫియా ఉక్కుపాదం

**ఖమ్మం, మహా:** ఖమ్మం జిల్లాలో విత్తన వ్యాపారంలో కొత్త మాఫియా శైలికి తెరలేచింది. "మా విత్తనాలే అమ్మాలి, వేరేవి అమ్మితే చూస్తాం" అంటూ డీలర్లపై పాలిటికల్ లాబీలు, బ్రాండ్ కంపెనీ సంధానాల మధ్య వ్యాపారదారులు తీవ్ర ఒత్తిడికి గురవుతున్నారు. ఇటీవలి వెలువడిన బహిరంగ హెచ్చరికల లేఖ ఒక నూతన ఆందోళనకు కారణమైంది.



#### బ్రాండ్లను బలవంతంగా పుష్ చేస్తున్న వ్యూహం...

కొంతమంది వ్యాపార భాగస్వాములు తమ బ్రాండ్లను రైతులకు తప్పనిసరిగా కొనిపించేందుకు అనుచిత మార్గాలను ఎంచుకుంటున్నారు. "ఎస్ ఏ ?850, ఆమ్ ఏ ?880 అమ్మండి లేకుంటే సరుకును వాపస్ ఇచ్చేయండి" అని వ్యాపారులను భయపెడుతున్నారు. "600 రూపాయల విలువ గల విత్తనాలు అమ్మితే మా బ్రాండ్ ఖతమే అవుతుంది", "మీకు లాభం రాదు, మేమే సరుకు తిస్కుంటాం" అనే బెదిరింపులతో వ్యాపార స్వేచ్ఛను కాలరాస్తున్నారు.

#### వ్యవసాయ మార్కెట్లలో గందరగోళం

ఈ మాఫియా సంస్థలు తమ ఉత్పత్తులకు మద్దతుగా ఇతర రకాలను పాడు చేయాలనే స్థాయికి దిగజారాయి. 600 రూపాయల రకాలను అమ్ముతున్న డీలర్లపై ఫొటోలు సహా బహిరంగ ప్రచారం చేస్తామంటూ బ్యానర్ల బెదిరింపు ఇచ్చారు. ఇది పచ్చిక జాతికి వ్యతిరేకంగా వ్యవహరించడమే కాకుండా, రైతుల ఆత్మవిశ్వాసాన్ని దెబ్బతీసే చర్యగా వ్యవసాయవేత్తలు అభిప్రాయపడుతున్నారు.

#### రైతుల నష్టం, డీలర్ల నిర్ఘాతం

రైతులకు ధర తక్కువగా ఉన్న విత్తనాలను అందించాలన్న లక్ష్యంతో పనిచేస్తున్న డీలర్లు ఇప్పుడు విత్తన మాఫియాల చేతిలో భయపడుతున్నారు. తమ స్టాక్ తిరిగి ఇవ్వాలంటూ చెబుతున్న బ్రాండ్ కంపెనీలు, వ్యవసాయ రంగంలో నైతిక విలువల్ని పక్కన పెడుతున్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. విత్తన మార్కెట్లో ప్రకాశించే స్వేచ్ఛను ఇలాంటి ఒత్తిళ్లు ఖూనీ చేస్తున్నాయని పలువురు వ్యాపారవేత్తలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. "బ్రాండ్ పేరిట రైతులపై భారం మోపుతూ, తక్కువ ధర విత్తనాలను బానిసగా చిత్రీకరించడం పట్ల మేము సహించం" అంటున్నారు వారు.

#### రైతులకు హెచ్చరిక జాగ్రత్త అవసరం

ఒకే రకమైన విత్తనాలను బలవంతంగా తగిలించడం వల్ల ఫలితాలు తీవ్రంగా ప్రభావితం కావచ్చు. మార్కెట్లో వివిధ రకాల విత్తనాలు లభిస్తుండగా, రైతులు తమ అవసరాలు, భూమి స్వభావాన్ని బట్టి ఎంపిక చేసుకోవాలి. ఒక్కోసారి తక్కువ ధరల విత్తనాలు మంచి ఫలితాలు ఇవ్వగలవు. కంపెనీల ప్రచారాలకు లొంగకుండా వాస్తవాలను తెలుసుకోవడమే మేలు.

#### మార్కెట్‌లో స్వేచ్ఛకే గండం

ఈ సంఘటన రైతులకు మాత్రమే కాక, డీలర్ల స్వేచ్ఛను కుంగదీసే ప్రయత్నంగా మారింది. విత్తన మార్కెట్ లాభసాటిగా ఉండాలి కానీ భయసాటిగా కాదు. కంపెనీలు బ్రాండ్లకు కష్టం పెట్టి ఉన్నాయనేది వాస్తవమే అయినా, అదే పేరుతో ఇతర రకాల విత్తనాలపై నిందలు వేయడం, డీలర్లను బెదిరించడం అనైతికం. రైతులు, డీలర్లు, సంస్థలు ఒకరికొకరు మేలు చేయాల్సిన సమయమిది. లేదంటే వ్యవసాయ రంగంలో నమ్మకాలు నశిస్తాయి, పెట్టుబడులు నిస్సారమవుతాయి.

## టూ వీలర్ పై బడి బాట ప్రచార కార్యక్రమం



**కల్లూరు, మహా:** టూ వీలర్ వాహనంపై బడిబాట కార్యక్రమాన్ని వివరిస్తూ ప్రచారం చేస్తున్న కల్లూరు మండలం చెన్నూరు గ్రామ ఎంపిపిఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి. సుధాకర్ ను జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ప్రత్యేకంగా అభినందించారు. బుధవారం కల్లూరు మండలం ఓబుల్ రావు బంజర గ్రామంలో పర్యటించి మూతబడిన ప్రాథమిక పాఠశాలను జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ పునః ప్రారంభించి తిరిగి వస్తున్న క్రమంలో రోడ్డుపై టూ వీలర్ వాహనం ద్వారా ప్రచారం నిర్వహిస్తున్న ప్రైమరీ స్కూల్ ప్రధానోపాధ్యాయుడిని గమనించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ అమ్మ ఒడి ప్రభుత్వ బడి, మీ పిల్లలను మీ ఊరి ప్రభుత్వ బడి లోనే చేర్పించండి అనే మంచి నినాదంతో వినూత్న రీతిలో బడి బాట కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఎక్కువ మంది పిల్లలు చేరేలా చూడాలని కలెక్టర్ సూచించారు.

## చింతకాని మండలం మున్నూరు కాపు కమిటీలు ఏర్పాటు



**మధిర,జూన్11(మహ):** చింతకాని మండలం మున్నూరు కాపు సభ్యుల సమావేశంలో నూతన కమిటీని నియోజకవర్గ అధ్యక్షులు ఆళ్ళ కృష్ణ ఆధ్వర్యంలో బుధవారం ఎన్నుకున్నారు. ఎన్నికలు మండలం మున్నూరు కాపు అధ్యక్షులుగా తిరుపతి అంజయ్య, కార్యదర్శిగా కోడవగంటి మురళీకృష్ణ లతో పాటు గ్రామ కమిటీలను ఎన్నుకున్నారు.

## పంజాబ్ నేషనల్ బ్యాంకుతో కోటి 25 లక్షలు ప్రమాద బీమా ఒప్పందం

**భద్రాద్రి కొత్తగూడెం జూన్ 11 (మహా):** రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు సూచనల మేరకు కార్మిక సంక్షేమ కార్యక్రమాల్లో భాగంగా ఇప్పటికే కోటి రూపాయలు ప్రమాద బీమా పథకం అమలు చేస్తుండగా, సంక్షేమ ప్రయోజనాన్ని మరింత పెంచుతూ పంజాబ్ నేషనల్ బ్యాంక్ ద్వారా సింగరేణి సంస్థ బుధవారం నాడు కుదుర్చుకున్న కోటి 25 లక్షల రూపాయల ప్రమాద బీమా పథకం ఒక చారిత్రక ఘట్టమని సింగరేణి సంస్థ ఛైర్మన్ మరియు ఎండీ ఎన్.బలరాం పేర్కొన్నారు. బుధవారం హైదరాబాద్ లో జరిగిన సమావేశంలో పంజాబ్ నేషనల్ బ్యాంకుతో ఈ ఒప్పందం కుదిరిన సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రమాదవశాత్తు కార్మికులు మృతి చెందినప్పుడు కంపెనీ ఇస్తున్న సహాయం కొంత ఉన్నప్పటికీ వారి కుటుంబాలకు మరింత ఆర్థిక భరోసా కల్పించాలన్న ఉద్దేశంతో బ్యాంకులతో మాట్లాడి ఈ తరహా ప్రమాద బీమా పథకాన్ని అమలు చేయడం జరుగుతుందన్నారు. ఇప్పటికే అమలవుతున్న పథకాల వల్ల కార్మికుల కుటుంబాలకు గట్టి ఆర్థిక భరోసా లభించిందని అన్నారు. పంజాబ్ నేషనల్ బ్యాంక్ వారు కూడా మిగిలిన బ్యాంకుల అన్నిటికన్నా ఎక్కువగా కోటి 25 లక్షల రూపాయల బీమా పథకాన్ని అమలు చేయడానికి ముందుకు రావడం, అలాగే సాధారణ మరణం సంభవించిన వారికి 10 లక్షల రూపాయల టర్మ్ ఇన్సూరెన్స్ ను కూడా పంజాబ్ నేషనల్ బ్యాంక్ అమలు చేయడం ఎంతో సంతోషకరమన్నారు. పంజాబ్ నేషనల్ బ్యాంక్ ద్వారా సింగరేణి పొరుగు సేవల ఉద్యోగుల కోసం 40 లక్షల రూపాయల ప్రమాద బీమా ఒప్పందాన్ని కూడా అమలు చేస్తున్న విషయాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తుచేశారు. కార్యక్రమంలో సింగరేణి సంస్థ తరఫున ఇంకా డైరెక్టర్ ఆపరేషన్ ఎల్.వి సూర్యనారాయణ, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కోల్ మూమెంట్ ఎస్.డి.ఎం.సుభాని, జనరల్ మేనేజర్ మార్కెటింగ్ ఎన్.వి.రాజశేఖర్ రావు, పంజాబ్ నేషనల్ బ్యాంక్ హైదరాబాద్ రీజినల్ చీఫ్ జనరల్ మేనేజర్ సునీల్ కుమార్ చుగ్ ఇంకా ఇతర అధికారులు పాల్గొన్నారు.



FOLLOW: @ANNTELUGU
12-6-2025
WWW. EPAPER.MAHAADAILY.COM
భద్రాద్రి కొత్తగూడెం
మహా పత్రిక
ANN తెలుగు

## దిశా కమిటీ సమావేశం వాయిదా

### జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్



**భద్రాద్రి కొత్తగూడెం, జూన్ 11 (మహా):** నేటి మధ్యాహ్నం 3 గంటలకు ఐ డి ఓ సి కార్యాలయంలో జరుగనున్న దిశా కమిటీ సమావేశం అనివార్య కారణాల వల్ల వాయిదా పడినట్లు జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఒక ప్రకటనలో తెలిపారు. తదుపరి నిర్వహించనున్న కమిటీ సమావేశం తేదీని త్వరలో ప్రకటించగలమని ఆయన చెప్పారు. కావున జిల్లాకు చెందిన పార్లమెంట్, శాసనమండలి, శాసనసభ్యులు, ఎంపీపీలు, దిశా కమిటీ సభ్యులు, అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు కమిటీ సమావేశం వాయిదా పడిన సమాచారాన్ని పరిగణనలోకి తీసుకోవాలని ఆయన సూచించారు.

## ట్రేడ్ లైసెన్సులు తీసుకోవడం తప్పనిసరి



**మధిర, మహా:** వర్తక వ్యాపార కార్యకలాపాలు నిర్వహించే ప్రతి ఒక్క యజమాని తప్పనిసరిగా ట్రేడ్ లైసెన్స్ తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ ఆరిగల సంపత్ కుమార్ కోరారు. 100రోజుల కార్యాచరణ ప్రణాళిక లో భాగముగా మధిర పట్టణంలో వర్తక వ్యాపార సముదాయాలను సిబ్బందితో కలిసి పరిశీలించిన ఆయన ట్రేడ్ లైసెన్స్ లేని దుకాణదారులకు నోటీసులను జారీ చేశారు. పట్టణములోని ప్రతి ఒక్క దుకాణం దారులు ట్రేడ్ లైసెన్స్ తీసుకోవాలని లేని యడల మున్సిపల్ యాక్ట్ ప్రకారం జరిమానా విధించబడుతుంది అని కమిషనర్ సంపత్ కుమార్ తెలిపారు.

## నకిలీ విత్తనాలు అమ్మితే వారిపై కఠిన చర్యలు



**మధిర, మహా:** విత్తన వ్యాపారులు రైతులకు నకిలీ పత్తి విత్తనాలను పంట కడితే కఠిన చర్యలు తీసుకుంటామని మధిర ఏడిఏ శ్రీ విజయచంద్ర హెచ్చరించారు. బుధవారం మధిర మండలంలోని విత్తన దుకాణాల్ని తనిఖీ చేసినారు. విత్తన దుకాణాలు సంబంధించి స్టాక్ రిజిస్టర్, ఫార్మర్ సేల్ రిజిస్టర్, బిల్ బుక్, ఇన్ వాయిస్, జీవోటీలను పరిశీలించడం జరిగింది. స్టాక్ బోర్డ్ తప్పనిసరిగా ప్రతిరోజు అప్డేట్ చేయాలి, తప్పనిసరిగా రైతులందరితో బిల్ బుక్ లో సంతకం తీసుకోవాలి అని చెప్పారు.

## శుచి, శుభ్రతతో మధ్యాహ్న భోజనం వడ్డించాలి



**కూసుమంచి, జూన్ 11, మహా:** శుచి, శుభ్రత తో కూడిన మధ్యాహ్న భోజనాన్ని వేడివేడిగా వడ్డించాలని మండల విద్యాధికారి రాయల వీరస్వామి అన్నారు. బుధవారం కూసుమంచి ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజన నిర్వాహణ కార్మికులకు, శానిటేషన్ వర్కర్స్, ప్రధానోపాధ్యాయులకు వేరువేరుగా శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు .ఈ సందర్భంగా మాట్లాడుతూ పారిశుద్ధ్యం పరిశుభ్రతకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచా అన్నారు. వంట పాత్రలను వేడి నీటితో కడగాలని తెలిపారు. తాజా కూరగాయలను , ఆకుకూరలను వంటలు వాడాలని తెలిపారు.రానున్నది వర్షాకాలం కాబట్టి అప్రమత్తంగా ఉండాలన్నారు.

## ప్రైవేట్ పాఠశాల వద్దు ప్రభుత్వ పాఠశాల ముద్దు

**కూసుమంచి, జూన్ 11, మహా:** కూసుమంచి ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు ఈరోజు బడి బాటలో భాగంగా కూసుమంచి మండలంలోని ధర్మ తండా మరియు కూసుమంచి పరిధిలోగల డబుల్ బెడ్ రూమ్ యందు కూసుమంచి సెంటర్ నుండి నెలకొండపల్లి రోడ్ లో గల ఎస్సీ కాలనీ హ్యాబిటేషన్లో బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులను కలిసి ప్రభుత్వ పాఠశాల యొక్క ప్రాధాన్యతను మరియు పాఠశాలలో ప్రభుత్వం కల్పిస్తున్న వివిధ పథకాలను కార్యక్రమాలను తల్లిదండ్రులకే చర్చించి పాఠశాల యొక్క గొప్పతనాన్ని తల్లిదండ్రులకు తెలియజేయడం జరిగింది మరియు ప్రైవేటు పాఠశాలలో కంటే మెరుగైన సౌకర్యాలు అనుభవం కలిగిన ఉపాధ్యాయులు అంతే కాకుండా ప్రభుత్వం కల్పించిన సౌకర్యాల గురించి విద్యార్థులు తల్లిదండ్రులకు తెలియజేయడం జరిగింది.

# ఆదివాసీ ప్రజలను అభివృద్ధిలో నడిపిస్తాం

### ఏజెన్సీ ప్రాంతాల ప్రజలకు సౌకర్యాలను అందించటమే మా లక్ష్యం:ఎస్పీ





**భద్రాద్రి కొత్తగూడెం, జూన్ 11 (మహా):** జిల్లాలోని మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో నివసించే ఆదివాసీ ప్రజలకు పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, వారికి కనీస సౌకర్యాలను అందజేయటమే ప్రధాన లక్ష్యమని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు అన్నారు. ఈరోజు చర్ల మండలంలోని మావోయిస్టు ప్రభావిత సరిహద్దు గ్రామాలైన 20 గ్రామాలకు మినీ రైస్ మిల్లులను అందజేసిన కార్యక్రమంలో జిల్లా ఎస్పీ రోహిత్ రాజు పాల్గొన్నారు. రాళ్లపురం గ్రామంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో ఎస్పీ తో పాటు అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్ నరేందర్,భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ లు కూడా పాల్గొన్నారు. సుమారుగా 50 లక్షల రూపాయల వ్యయంతో 20 గ్రామాల ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా మినీ రైస్ మిల్లులను ఏర్పాటు చేయడం జరిగిందని ఎస్పీ తెలిపారు. మినీ రైస్ మిల్లు కొరకు ఏర్పాటు చేసిన షెడ్డుతో కలిపి ఒక్కో యూనిట్ విలువ 2 లక్షల 50 వేల రూపాయల ఖర్చుతో 20 గ్రామాలలో 20 యూనిట్లను ఏర్పాటు చేయడం జరిగిందని ఈ సందర్భంగా తెలియజేశారు. రాళ్లపురం గ్రామంలో చర్ల పోలీసుల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమంలో ఎస్పీ మాట్లాడుతూ, నిషేధిత మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో నివసించే ఆదివాసీ ప్రజలకు విద్య,వైద్యం,రవాణా వంటి కనీస సౌకర్యాలతో పాటు మౌళిక సదుపాయాలను కూడా అందించటమే లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ కృషి చేస్తుందని అన్నారు. తమ తమ గ్రామాలలో ఎలాంటి సమస్యలు ఉన్న పోలీసు వారి దృష్టికి తీసుకురావాలని, ఆ సమస్యల పరిష్కారానికి సంబంధిత శాఖల అధికారులతో మాట్లాడి కృషి చేస్తామని తెలిపారు. ఏజెన్సీ గ్రామాలలోని యువత అన్ని రంగాల్లో ముందుండాలని తెలిపారు. రాళ్లపురం గ్రామం నుండి జాతీయ స్థాయిలో సెయిలింగ్ క్రీడలో పాల్గొన్న ఆడమయ్యను ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకోవాలని అన్నారు. అనంతరం అడమయ్యను ఎస్పీ గ్రామస్తుల సమక్షంలో ఘనంగా సన్మానించారు.నిషేధిత మావోయిస్టు పార్టీ నాయకులు తమ ఉనికిని చాటుకోవడానికే చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నారని, అలాంటి అసాంఘిక శక్తులకు ఎవరూ సహకరించకూడదని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం తరపున పోలీసు శాఖ ఆదివాసి ప్రజలకు అందిస్తున్న అభివృద్ధిని, లొంగిపోయిన మావోయిస్టులకు కల్పిస్తున్న పునరావాస సౌకర్యాలను దృష్టిలో ఉంచుకొని మావోయిస్టు పార్టీలో పనిచేసే సభ్యులు జనజీవన స్రవంతిలో కలవాలని కోరారు. రాళ్లపురం గ్రామం నుండి నిషేధిత మావోయిస్టు పార్టీలో పని చేస్తున్న పొడియం లక్ష్మి కుటుంబాన్ని సందర్శించి, ఆమె కుటుంబ సభ్యులకు దుస్తులను అందజేశారు. ఆ గ్రామంలో ఏర్పాటు చేసిన మినీ రైస్ మిల్లును ప్రారంభించి, ఆ మిషన్ పని చేసే విధానాన్ని ఎస్పీ పరిశీలించారు. ఈ సమావేశంలో పాల్గొన్న గ్రామ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం చర్ల మండల పరిధిలో ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న పలు అభివృద్ధి కార్యక్రమాలను పరిశీలించారు. చర్ల సీఐ రాజు వర్మ,ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్,ఎస్సైలు నర్సిరెడ్డి,కేశవ మరియు సిబ్బంది పాల్గొన్నారు.



# ముగిసిన రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు



**దమ్మపేట ,జూన్ 11మహా :** మండల పరిదిలోని నాచారం పంచాయతీ లో బుధవారం "రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు " కార్యక్రమం విజయవంతం ముగిసింది. వ్యవసాయ కళాశాల అశ్వరావుపేట, వారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ రైతు సదస్సులో రైతులకు అనేక సూచనలు చేశారు. ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం వారు స్ధానికంగా ఉన్న నాచారం రైతులతో శాస్త్రవేత్తలను మమేకం చేయడానికి ఈ కార్యక్రమం చేపట్టటం నిజంగా అభినందనీయం అంటూ రైతులు కొనియాడారు. ముందు ముందు ఇటువంటి కార్యక్రమాలు మరిన్ని చేపట్టి రైతులకు మేలు చేకూర్చేలా చేయాలని కోరారు. అనంతరం వ్యవసాయ అధికారి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ విత్తనాలు మరియు రసాయనాలు కొనుగోలు చేసినప్పుడు రైతులు తప్పనిసరిగా రసీదులను భద్రపరచుకొని, ఏదైనా సమస్యలు వచ్చినట్టయితే వ్యవసాయ అధికారులను సంప్రదిస్తే రైతులు నష్టపోకుండా తగు విదమైన చర్యలు తీసుకుంటామని తెలియపరిచారు. అదేవిధంగా సాగునీరు వినియోగంలో పాటించాల్సినటువంటి శాస్త్రీయ మెలకువలను రైతులకు వివరించారు. పంట మార్పిడి వలన సుస్థిరమైనటువంటి దిగుబడులు సాధించవచ్చునంటూ పలు సూచనలు చేశారు. వ్యవసాయ కళాశాల, శాస్త్రవేత్త డాక్టర్ ఎం. రాంప్రసాద్ మాట్లాడుతూ రైతులు భూసార పరీక్ష ఫలితాల ఆధారంగా రసాయన ఎరువులను సమతుల్యంగా వాడాలన్నారు.యూరియాను , ఇతర ఎరువులను తగిన మోతాదులో వాడటం వలన సాగు ఖర్చులు తగ్గించుకొని అధిక నికర లాభాలు పొందే అవకాశం ఉందని తెలిపారు.రైతులు పంట మార్పిడి చేయటం ,పంట అవశేషాలను భూమిలో కలియదున్నడం వలన భూసారం పెరుగుతుందన్నారు. పంటల సాగులో రైతులు పాటించవలసిన శాస్త్రీయ మెలకువలు గురించి వివరించారు. అనంతరం వ్యవసాయ కళాశాల శాస్త్రవేత్త డాక్టర్ ఆర్. రమేష్ మాట్లాడుతూ భూసార పరీక్షలకు మట్టి నమూనాను ఏ విధంగా సేకరించాలి, ఏ పోషకాలను పంటలకు ఏం మోతాదులో ఏ విధంగా వాడాలనే అంశాలను తెలిపారు. అదే విధంగా పర్యావరణ పరిరక్షణకు చెట్ల పెంపకం యొక్క ఆవశ్యకతను రైతు లకు వివరించారు. అదేవిధంగా పంట మార్పిడి వలన కలిగే ప్రయోజనాలను వివరించారు. ఉద్యాన విస్తరణ అధికారి ఈశ్వర్ మాట్లాడుతూ ఉద్యాన పంటల సాగులో రైతులు పాటించాల్సినటువంటి మెలకువలు, ఉద్యాన శాఖ రైతులకు అందిస్తున్నటువంటి రాయితీలను గురించి వివరించారు. అదేవిధంగా ఆయిల్ ఫామ్ సాగులో రైతులు పాటించాల్సినటువంటి మేలైన శాస్త్రీయ యాజమాన్య పద్ధతులను గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు, వ్యవసాయ కళాశాల విద్యార్థులు తో పాటు నాచారం రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## 28 మందికి జరిమానా



**భద్రాద్రి కొత్తగూడెం, జూన్ 11 (మహా):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో మద్యం సేవించి వాహనాలు నడిపిన కేసుల్లో కొత్తగూడెం స్పెషల్ జ్యుడీషియల్ సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ మెండు రాజమల్లు 128 మందికి బుధవారం జరిమానా విధించారు. కొత్తగూడెం వన్ టౌన్ పరిధిలో ఎస్ఐ తుంగ రాకేష్, జి.విజయల ఆధ్వర్యంలో చేసిన తనిఖిలలో నలుగురు, ట్రాఫిక్ ఎస్ఐ కె. నరేష్ తనిఖీలలో 10 మందిని టూ టౌన్ ఎస్‌హెచ్ఓ అప్పటి టి. రమేష్ కుమార్ తనిఖీల్లో ముగ్గురు, త్రీ టౌన్ ఎస్ఐ పురుషోత్తం జరిపిన తనిఖీలో 12 మంది, సుజాతనగర్ ఎస్‌హెచ్ఓ ఎం. రమాదేవి తనిఖీలలో 26 మంది, పాల్వంచ రూరల్ ఎస్ఐ బి. సురేష్ తనిఖీల్లో 15 మంది, చంద్రుగొండ ఎస్‌హెచ్ఓ పి. శివరామకృష్ణ బృందం తనిఖీల్లో 10 మంది, చుంచుపల్లి ఎస్‌హెచ్ఓ జి. రవికుమార్ బృందం తనిఖీల్లో 20 మంది, ములకలపల్లి ఎస్‌హెచ్ఓ కిన్నెర రాజశేఖర్ తనిఖీల్లో 30 మంది మొత్తం 128 మందికి కొత్తగూడెం స్పెషల్ జ్యుడీషియల్ సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ మెండు రాజమల్లు జరిమానా విధించారు.

## చేలల్లోకి శాస్త్రవేత్తలు..



**కూసుమంచి, జూన్ 11, మహా:** కూసుమంచి మండలం నాయకన్ గూడెం క్లస్టర్ లోని భగత్వీడు గ్రామంలో బుధవారం రోజున 'వికసిత్ కృషి సంకల్ప అభియాన్' కార్యక్రమం నిర్వహించారు. ఖరీఫ్ పంటలలో నూతన సాంకేతిక పరిజ్ఞానంతో రైతులు చేపట్టవలసిన యాజమాన్య పద్ధతుల గురించి భారతీయ వరి పరిశోధన సంస్థ ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ సిహెచ్ పద్మావతి అవగాహన కల్పించారు. వరిలో వచ్చిన నూతన వరి వంగడాల గురించి, దోమ, ఆకు చుట్టు మరియు ఎండాకు తెగులు కోసం చేపట్టవలసిన సమగ్ర సస్యరక్షణ చర్యల గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వరి పరిశోధన సంస్థ శాస్త్రవేత్త సి.హెచ్. పద్మావతి, కెవికె శాస్త్రవేత్త డాక్టర్ పి. అక్షిత్, కె వి కె ప్రోగ్రాం అసిస్టెంట్ నరేష్, మండల వ్యవసాయ అధికారి వాణి, ఏఈవోలు సౌమ్య, ప్రియాంక మరియు రైతులు పాల్గొన్నారు.

## పేద కుటుంబానికి చేయూత

**కూసుమంచి, జూన్ 11,మహా:** ఎదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని మద్దులపల్లి ఇందిరమ్మ కాలనీ కి చెందిన పెంద్ర.పెంటయ్య(70) బుధవారం అనారోగ్య కారణాలతో మరణించగా, విషయం తెలుసుకున్న ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా.సురేష్ నాయక్ వారి స్వగృహం మద్దులపల్లి ఇందిరమ్మ కాలనీకి వెళ్ళి మృతదేహాన్ని సందర్శించి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. నిరుపేద కుటుంబం కావడంతో దహన సంస్కారాల ఖర్చుల నిమిత్తం తన సొంత నిధులు రూ.5000 ఆర్థిక సహాయం అందించి అలాగే వారి ఆత్మకి శాంతి కలగాలని భగవంతునికి ప్రార్థించారు.

## విత్తనాలను విత్తిన జేడీఏ



**కూసుమంచి, జూన్ 11, మహా:** కూసుమంచి మండలంలోని విత్తన దుకాణాలను జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య, సహాయ వ్యవసాయ సంచాలకులు సరిత, కూసుమంచి మండల వ్యవసాయ అధికారి రామడుగు వాణి, ఎస్ఐలు నాగరాజు, దివ్యశ్రీ సంయుక్తంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విత్తన వ్యాపారులందరూ విత్తన చట్టానికి లోబడి వ్యాపారం చేయాలని, నిషేధిత విత్తనాలను విక్రయించినట్లయితే వారిపై కఠిన చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు. బిల్లుపై తప్పనిసరిగా రైతు సంతకం తీసుకోవాలని సూచించారు. రైతులు కొనుగోలు చేసిన విత్తనాలకు సంబంధించిన బిల్లును మరియు ఆ ప్యాకెట్లను పంట కాలం పూర్తయ్యే వరకు భద్రపరచుకోవాలని రైతులకు తెలియజేయాలని సూచించారు . గ్రామాలలో ఎక్కడైనా ప్రభుత్వ నిషేధించిన బిటి 3 లేదా %ను% ప్రత్తి విత్తనాలను సరఫరా చేస్తున్నట్లుగాని, విక్రయించినట్టుగానే సమాచారం అందితే వెంటనే వ్యవసాయ శాఖ లేదా పోలీసువారికి సమాచారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి శ్రీమతి రామడుగు వాణి, వ్యవసాయ విస్తరణ అధికారులు సౌమ్య , ప్రియాంక మరియు రైతులు పాల్గొన్నారు.

## ఆపరేషన్ సింధూర్ భాగస్వామ్య జవాన్‌కు సన్మానం



**కారేపల్లి, మహా :** ఆపరేషన్ సింధూర్‌లో భాగస్వామ్యమైన బీఎస్ఎఫ్ జవాన్ ను కారేపల్లి శ్రీ వెంకటసాయినగర్ కాలనీ వాసులు బుధవారం సన్మానించారు. శ్రీ వెంకటసాయినగర్ కు చెందిన బీఎస్ఎఫ్ జవాన్ జారె రవికుమార్ జమ్ముకాశ్మీర్‌లోని పహల్గాం ఉగ్రవాద దాడి అనంతరం పాకిస్తాన్ లోని ఉగ్రవాద స్థావరాలపై ఆపరేషన్ సింధూర్ దాడిలో పాల్గన్నారు. ఆపరేషన్ సింధూర్‌లో భాగంగా పంజాబ్ సరిహద్దుల్లో జరిగిన ఉగ్రవాదుల ఏరివేతలో చురుకుగా పాల్గన్నారు. అనంతరం సెలవులపై స్వగ్రామానికి వచ్చిన జవాన్ జారె రవికుమార్‌ను కాలనీ వాసులు అభినందనలతో ముంచెత్తారు. బిఎస్ఎఫ్ జవాన్ గా దేశ రక్షణలో పనిచేస్తున్న జారె రవికుమార్ నేటి యువతకు స్ఫూర్తిగా నిలిచాడని, భారత సైన్యంలో పనిచేస్తున్న రవి కుమార్ , వెంకట సాయినగర్ లో తమతో నివసించటం గర్వంగా ఉందని కాలనీవాసులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జవాన్ జారె రవికుమార్-మమత దంపతులను వెంకటసాయినగర్ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాలనీ కమిటీ అధ్యక్ష కార్యదర్శులు చందావత్ లక్ష్మణ్, ఈసం భాస్కర్, కమిటీ సభ్యులు ధనసరి సమ్మయ్య, పొదెం రాజు, చందావత్ నాగేశ్వరరావు, గుగులోతు రాంబాబు, దుర్గయ్య, శంకర్, రామకృష్ణ, బొల్లు హనుమంతరావు, ఉండం సాంబశివరావు, జోగా రామారావు, ఈశ్వర్, నాగేష్, శివ, వెంకన్న, రామారావు తదితరులు పాల్గొన్నారు.